01ATP26F_01ATP26F.qxd 26-10-2025 PM 11:03 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు : 04


## సాయినాథ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను (సిమ్స్) ప్రారంభించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు





సిమ్స్ ఆస్పత్రి ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీ., పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు.

- కరువు ప్రాంతమైన అనంత లో అన్ని వసతులతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందడం ప్రజలకు ఎంతో సౌకర్యం
- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరిన మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యే లు,

**అనంతపురం రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సమీపంలోని సిండికేట్ నగర్ వద్ద సాయినాథ్ ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్సెస్, (సిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ని ఆదివారం లాంఛనంగాప్రారంభ మహోత్సవ కార్యక్రమాన్ని ఆసుపత్రి డైరక్టరు డాక్టర్ స్వరూప రెడ్డి, డాక్టర్ అశ్వర రెడ్డి,డాక్టర్ ఉషారాణి,డాక్టర్, సునీత,డాక్టర్,సంజనారెడ్డి, డాక్టర్ అభినవ్ రెడ్డి, డాక్టర్ ప్రణీత్ , వసంత లక్ష్మి, చెన్న కృష్ణా రెడ్డి ఏర్పాటు చేయడంతో ఈ ప్రారంభకార్యక్రమానికిముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకటప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుపాటిప్రసాద్, సురేంద్రబాబు, పల్లెసింధూర, ఎమ్మెస్ రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపురామచంద్రారెడ్డి, కదిరిమాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి హాజరై సిమ్స్ ఆసుపత్రినిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో అత్యాధునిక వైద్యంతోకూడిన ఆసుపత్రులు రావడం సంతోషంగా ఉందన్నారు.గతంలోఎలాంటి పెద్ద జబ్బులు వచ్చినా బెంగళూరు, హైదరాబాద్ వెళ్లే వారని.. అలాంటి అవసరాన్ని తగ్గించే విధంగా ఆసుపత్రులు రావాల్సి న అవసరం ఉందన్నారు. అయితే అన్ని వర్గాలకు వైద్యం అందించే విధంగా ఆసుపత్రులు ఉండాలన్నారు. కొన్ని సార్లు మానవత్వంతో కూడా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సిమ్స్ ఆసుపత్రి వారు కూడా అలానే ఉంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతలో నిర్మాణాత్మకమైన ప్రమాణాలతోముందుకు,వచ్చిన సిమ్స్ అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా డైరక్టర్లు కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, ఆసుపత్రి యజమాని బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.




## గొంచిరెడ్డిపల్లి టీచర్ హరికృష్ణ సస్పెన్షన్

- అదనపు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినందుకే
- తెలిసినా పట్టించుకోని ఎంఈఓలపై కూడా చర్యలు

వార్త ప్రభావం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

కళ్యాణ దుర్గం పట్టణంలో పవర్ ఆఫీస్ ఎదురుగా నివాసం ఉంటూ బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి యూపీ స్కూల్ హెచ్ఎం గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు హరికృష్ణ అదనపు సంపాదన కోసం తాను పనిచేసే పాఠశాలతో పాటు ఇతర ప్రభుత్వ పాఠశాలలు, పలు ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులతో ట్యూషన్, కోచింగ్ సెంటర్ పేరుతో అనధికారకంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్ ను నడుపుతున్నారు. ఈ వ్యవహారం అదే పాఠశాలలో పనిచేస్తున్న కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు ద్వారా బయటకు వచ్చింది. ఈ విషయాన్ని కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు స్థానిక ఎంఈఓ లు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదు. దీంతో ఈ విషయం ఆ నోట ఈ నోట జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి వచ్చింది. ఇందుకు జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి అనంతపురం డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు తో శుక్రవారం విచారణ చేయించారు. ఆ విచారణలో ఆ ఉపాధ్యాయుడు పనిచేస్తున్న పాఠశాలలో అడ్మిషన్లు పొందిన పదుల సంఖ్యలోని విద్యార్థులు తన ఇంట్లో ట్యూషన్, కోచింగ్ సెంటర్ పేరుతో అనధికారకంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్ తరహాలో గుట్టుగా నడుపుతున్న చోట ఉంటూ చదువుకుంటున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారం మొత్తం శనివారము వార్త దినపత్రికలో కథనం ప్రచురితం అయింది. ఈ న్యూస్ విద్యాశాఖలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ విషయం విద్యాశాఖ కమిషనర్, ఆర్జెడి, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా వెళ్ళింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన్ను సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంఈఓ లపై కూడా చర్యలు: బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి యూపీ స్కూల్ హెచ్ఎం తన పాఠశాలలో పలురు విద్యార్థుల అడ్మిషన్లు చేసి కళ్యాణదుర్గంలోని తన ఇంట్లో విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. ఈ వ్యవహారం మొత్తం గత కొన్నేళ్లుగా జరుగుతుంది. ఈ విషయాన్ని అదే పాఠశాలలో పనిచేస్తున్న కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు స్థానిక ఎంఈఓ లు ఓబులపతి, కృష్ణ నాయక్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోగా చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని తెలిసింది. శుక్రవారం డిప్యూటీ డిఈఓ విచారణ చేయడం, వార్తపత్రికలో కథనం ప్రచురితం కావడం, ఆదివారం ఉపాధ్యాయుడు హరికృష్ణ ను సస్పెండ్ చేశారు. అందులో భాగంగా స్థానిక ఎంఈఓ ల పై కూడా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. అయితే ఆ ఉపాధ్యాయుడును కాపాడేందుకు పలువురు రంగంలోకి దిగి విద్యాశాఖ అధికారులపై ఒత్తిడి చేసినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించకపోవడంతో అవాక్కయ్యారు.







మొంథా తుఫాను నేపథ్యంలో బాధితులు తక్షణ సహాయం కోసం

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 26 ప్రభాతవార్త**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.మొంథా తుఫాను నేపథ్యంలో బాధితులు తక్షణ సహాయం కోసం మీ కోసం కాల్ సెంటర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

**ఈనెల 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :**

నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతుల గోడును వినేవారు ఎవరు ?

- పెట్టుబడి కూడా చేతికి అందక అవస్థలు
- నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



పాడైపోయి బూజుపట్టిన పంటను చూపిస్తున్న రైతులు

**గుమ్మఘట్ట అక్టోబర్ 26 ప్రభాతవార్త**

గుమ్మఘట్ట మండలం పరిధిలోని సుమారు సుమారు గా 12350 హెక్టార్లగాను 8425 హెక్టార్లలో వేరుశనగ పంట 5144 రైతులు మరియు 1812 హెక్టార్లలో కంది 2600 హెక్టార్లలో మొక్క జొన్న పంటలు వేశారు వేరుశనగ వర్షభావ భూములను చదును చేసే సేద్యానికి 10వేలు వేరుశనగ విత్తనలు క్వింటాలు 10వేలు ఎరువులు ఏది తీసుకున్న 1500 రూపాయల పైనే క్రిమిసంహారక మందులు విషయానికొస్తే వేయి నుంచి 2వేలు 3వేలు చొప్పున ఒక హెక్టార్కు 50 నుంచి 60 వేల రూపాయల వరకు ఖర్చు వస్తున్నది. వేరు శనగ పంటలపై వర్షాలు కురిసి పంట బూజు పట్టి నిలువున భూముల్లోనే తడిసిపోయి పూర్తి పంట చేతికి అందక నష్టం వాటిల్లింది రైతులు అప్పులు చేసి పెట్టిన పెట్టబ డును రాక తీవ్ర మనోవేదనతో ఆత్మహత్యలు కూడా చేసు కునే పరిస్థి తులు నేల్కొంటున్నాయి. తక్షణమే కరువు బృందం ఎంత మేరకు వేరుశనగ పంటలు దెబ్బతున్నాయో వాటిని అంచనా వేసి పూర్తి స్థాయిలో రైతులకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని రైతు లు ఆవేదన వ్యక్తంచేస్తు న్నారు హెక్టార్కు 60వేలు చొప్పున నష్టపరి హారం చెల్లించే దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎప్పుడు లేని విధం గా వేరుశనగ పంటలు మండలం వ్యాప్తంగా రైతులు పూర్తిగా నష్టపో యిన పరిస్థితి ఉంది. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్లాలన్ని కోరుతున్నారు.





రైతులు తిప్పేస్వామి గోనభావి, జకనయ్య గోనభావి

**పెట్టు బడి కూడా చేతికి అందక పోతే ఎలా (రైతు, తిప్పేస్వామి గోనభావి)**

సుమారుగా యాభై వేలు రూపాయలు పెట్టుబడి పెడితే కనీసం పెట్టుబడి కూడా రాని పరిస్థితుల్లో చేసిన అప్పులను తీర్చ డానికి కూడా చేతికి అందక పోతే ఎలా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**బూజుపట్టిన పం టను ఏం చేయాలి (రైతు, జకనయ్య గోనభావి)**

నాలుగు ఎకరాలకు గాను అరవై వేల రూపాయలు ఖర్చు చేసి రూపాయి కూడా చేతికి చిక్కలేని పరిస్థితి నెలకొంది అప్పులు బాధలు భరించలేక పోతున్నాము వేరుశనగ పంట మొత్తం బూజు పట్టింది మిమ్మల్ని ప్రభుత్వ ఆదుకోవాలి

## వడ్డెర్లకు ఓబన్న ఓ బ్రాండ్..!!

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు ప్రాధాన్యం
- మంత్రి సవితమ్మ చేతుల మీదుగా...గోరంట్లలో వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరణ
- వడ్డెర్ల మీద ఉన్న ప్రేమతోనే...విగ్రహం విరాళం ఇచ్చా
- వడ్డెర్లు విద్యకు ప్రాధాన్యత ఇస్తే అన్ని రంగాల్లో ముందంజ
- వడ్డెర్లను ఎస్‌టిలో చేర్చే అంశం...బాబు వద్ద పరిశీలనలో ఉంది
- అసెంబ్లీ ఎన్నికల గెలుపులో...వడ్డెర్లు కీలకపాత్ర పోషించారు
- రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ
- విగ్రహ ఆవిష్కరణకు హాజరైన...బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప
- గోరంట్లలో జ్యోతుల ఊరేగింపు, ద్విచక్రవాహన ర్యాలీ, డిజె నృత్యాలతో వడ్డెర్లు



విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న మంత్రి సవితమ్మ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి



వేడుకలకు హాజరైన అశేష జన వాహిని

**గోరంట్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పార్టీ, నామినేటెడ్ పదవులతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు. గోరంట్ల మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వడ్డెర కులస్తుల మేరకు గతంలో ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని వడ్డెర కులస్తులు కోరారని సొంత నిధులతో విగ్రహాన్ని అంద చేశానని మంత్రి సవితమ్మ తెలిపారు. బిసిలకు టిడిపితోనే రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సిఎం చంద్రబాబునాయుడు బిసిలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. బిసిల మనోభావాలకు గౌరవిస్తూ, విశ్వకర్మ జయంతి, వాల్మీకి జయంతి, కనకదాస జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రేనాటి యోధుడు, అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య దాష్టీకాలను ఎదిరించి మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికిన వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఈ ఏడాది జనవరి 11న ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. బిసిల ఆత్మగౌరవానికి సిఎం చంద్రబాబు ఎప్పుడూ ప్రాధాన్యమిస్తూ ఉంటారన్నారు. ఈ క్రమంలో బిసిల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో అత్యధికంగా లబ్ధి పొందేది బిసిలేనన్నారు. పెనుకొండలో కూటమి అభ్యర్థిగా తన విజయంలో వడ్డెర సామాజిక వర్గీయులు కీలక భూమిక పోషించారని కొనియాడారు.



సమావేశంలో పాల్గొన్న అగ్రనేతలు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు ప్రాధాన్యం :**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లోనూ వడ్డెర నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించామన్నారు. వడ్డెర్లకు క్వారీ కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లతో పాటు సీనరేజ్ ఫీజులో 50 శాతం రాయితీ కూడా అందిస్తామన్నారు. వడ్డెర్లను ఎస్‌టిలో చేర్చే అంశం సిఎం చంద్రబాబునాయుడు దృష్టిలో ఉందన్నారు. వడ్డెర్లు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా సిఎం చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని మంత్రి సవితమ్మ వెల్లడించారు.

**విద్యతోనే ముందంజ :**

వడ్డెర్లు అన్ని రంగాల్లో ముందం జలో ఉండాలంటే విద్య తప్పనిసరి అని మంత్రి సవితమ్మ వెల్లడించారు. వడ్డెర్లు తమ బిడ్డలను ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించాలన్నారు. వడ్డెర సామాజిక వర్గీయుల వినతి మేరకు తన తండ్రి పేరు మీద ఉన్న ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా సొంత నిధులతో గోరంట్ల మండల కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు.

**విగ్రహ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న నిమ్మల**

గోరంట్ల పట్టణ బస్టాండ్‌లో ఆదివారం వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హిందూపురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘ నాయకులు నిర్వహించిన ద్విచక్రవాహన ర్యాలీలో ఆయన పాల్గొని అనంతరం వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వరరావు, వడ్డెర సాధికారక సమితి స్టేట్ ఛైర్మన్ వడ్డే వెంకట్, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు కడప రామాంజి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమర్, మాజీ సర్పంచు నిడిమామిడప్ప, సర్పంచు వినోద్, పెనుకొండ మహేంద్ర, కమ్మలవాండ్లపల్లి నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్, టీచర్ శివయ్య, బూదిలివాండ్లపల్లి రంగయ్య, బాలకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ దేవళ్ల మురళి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వడ్డెర సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

## అభాగ్యుడిని ఆదుకున్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త



మదనపల్లికి చెందిన సురేష్ ను ఆదుకుంటున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రింగ్ రోడ్లో ఆదివారము ఉదయం చోటు చేసుకున్న సంఘటన కంట తడి పెట్టించింది ఆపద సమయంలో ఉన్న అభాగ్యుడిని ఆదుకొని ఎమ్మెల్యే సురేంద్రబాబు మరోసారి తను మానవతా వాదినని నిరూపించుకున్నారు వివరాల్లోకెళితే మదనపల్లి పట్టణానికి చెందిన సురేష్ తన కొడుకు కోడలు ఉపాధి నిమిత్తం కర్ణాటక రాష్ట్రం చెలకెరె పట్టణంలో ఉన్నారని వారిని కలవడానికి మూడు రోజుల క్రితం వెళ్ళానని అయితే తన కొడుకు కోడలు మాటలు విని నన్ను ఇంటిలోకి రానివ్వలేదని తాను ఏమి చేసేది లేక తిరిగి స్వగ్రామానికి బయలుదేరాను అన్నారు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో మూడు రోజుల నుంచి కాలినడకన వస్తున్నానని సరైన తిండి లేక స్పృహ తప్పి కళ్యాణదుర్గం రింగ్ రోడ్ లో పడిపోయానని వివరించారు అదే సమయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తూర్పు కోడి పల్లి గ్రామంలో వాల్మీకి జయంతి కార్యక్రమానికి హాజరు కావడానికి తన కాన్వాయ్ తో వెళ్తున్నారు స్పృహ తప్పి పడిపోయిన సురేష్ అనే అభాగ్యుడిని గమనించిన ఎమ్మెల్యే కాన్వాయ్ ని ఆపి సిబ్బంది ద్వారా అతనికి సపర్యలు చేయించారు అనంతరం అతనిని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించి తగిన ఆర్థిక సహాయం అందించి తన స్వగ్రామానికి సురక్షితంగా చేర్చే బాధ్యత తనది అని భరోసా ఇచ్చారు ఈ సంఘటనను చూసిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే మానవతావాది అంటూ మరోసారి ప్రశంసలు కురిపించారు ఏది ఏమైనప్పటికీ ఎమ్మెల్యే అమిలిలినేని బాధితులకు ఎల్లవేళలా ఆపద్బాంధవుడిగా నిలుస్తూ ఆదర్శప్రాయంగా ఉండటం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

అగళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రెండు రోజులుగా వివిధ శుభకార్యాల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదిస్తున్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ అక్క కూతురి వివాహానికి గుడిబండ టిటిడి కళ్యాణ మండపంలో హాజరైన వధువరులను ఆశ్వర్వదించారు. శిర పట్టణానికి చెందిన దేవరాజ్ ఇంట్లో శుభ కార్యానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. గిడగనహల్లి రంనాథస్వామి ఆలయంలో ఆలూడి గ్రామానికి చెందిన వధువరులను ఆశీర్వదించారు. రొళ్ల లక్ష్మి ప్యాలెస్‌లో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గురునాథ్ తమ్ముడి వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. శిర అన్నపూర్ణేశ్వరి కళ్యాణ మండపంలో నాయకులు దేవరాజ్ ఇంట్లో శుభ కార్యానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎస్‌వి చలపతి, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ ఎంపిపి బసవరాజు, శివలింగప్ప, జయరామ్, రవికుమార్, కురువ మంజునాథ్, కెంచు యాదవ్, పుట్టనరసప్ప తదితరులు వెంట ఉన్నారు.

## వాల్మీకి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ,జడ్పిటిసి



వాల్మీకి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ జడ్పిటిసి

అగళి అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని దాసయ్య గౌడ్ అన్న పల్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు వాల్మీకి విగ్రహాన్ని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు ముఖ్య అతిథులుగా ఎంపీపీ రేణుక కామరాజు జెడ్పిటిసి ఉమేష్ సర్పంచ్ నరసింహమూర్తి హాజరయ్యారు ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ వాల్మీకి రామాయణ రచించి సమాజానికి ఆదర్శంగా నిలిచారని వారి అడుగుజాడల్లో నడవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు వాల్మీకి ఏ ఒక్క వర్గానికి ఒక కులానికి చెందిన వారు కాదని రాముడు ఎలాగో వాల్మీకి ఎలాగని వారిని పూజించాల్సి న అవసరం ఉందన్నారు

## బేగార్లపల్లిలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమం ను విజయవంతం చేయండి



కార్యకర్తలతో మాట్లాడుతున్న నాగరాజు

మడకశిర అక్టోబర్ 26 ప్రభాతవార్త

నేడు బేగార్లపల్లి లో మడకశిర శాసనసభ్యులు ఎం ఎస్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి గార్ల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్, మరియు బాబు జగ్ జీవన్ రామ్ గార్ల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి 15 మంది శాసనసభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న సందర్భంగా మడకశిర మండలం బుల్లసముద్రం పంచాయితీ లో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు ప్రజల తో మండల కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ విగ్రహా విష్కరణ కార్యక్రమును విజయవంతం చేయాలని కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగరాజు, మాజీ సర్పంచ్ జైపాల్ యూనిట్ ఇంచార్జ్ నాగేంద్ర, బాలకృష్ణ, హనుమంతప్ప, ప్రసాద్,సంజీవప్ప, ప్రభాకర్, మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

శెట్టూరు,అక్టోబర్25, ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మంపల్లి గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్నారని ఎస్సై రాంభూపాల్ కురాబడి సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడు మంది వ్యక్తులు పట్టుబడ్డారు అలాగే వారి వద్ద నుండి 9,800 రూపాయలు నాలుగు మోటర్ సైకిల్ లను, వారి వద్ద నుండి స్వాధీనపరచుకోవడమైనదని ఎస్సై రాంభూపాల్ తెలిపారు. ఇందులోపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రామ్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



ప్రజలతో కార్యకర్తలతో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మడకశిర అక్టోబర్ 26 ప్రభాతవార్త

నేడు మడకశిర పట్టణ పరిధిలో ని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మనమందరం విజయ వంతం చేద్దామని రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 18 మంది శాసనసభ్యులు, మరియు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న కారణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే ప్రక్రియలో భాగంగా మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి గార్ల ఆదేశాల మేరకు మెళవాయి, గోవిందాపురం, గంగులవాయి పాళ్యం మరియు కదిరేపల్లి గ్రామ పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ వివిధ గ్రామాల పరిధిలో సన్నాహక సమావేశాలు నిర్వహించి ఈ కార్యక్రమంలో అత్యధికంగా ప్రజల్ని భాగస్వామ్యం చేసే విధంగా నాయకులకు, కార్యకర్తలకు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని మన మందరము కలసి విజయ వంతం చేద్దామని తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారు




ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్బీఐ ఉద్యోగులు, సిబ్బంది

ధర్మవరంటౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉండగలరని ధర్మవరం ఎస్బీఐ రీజనల్ మేనేజర్ శశిధర కుమార్ అన్నారు. ఫిట్ఇండియా ఫ్రీడమ్ రన్ 6.0 స్వచ్ఛతసే స్వచ్ఛతకి ఓట్ అన్న కేం ద్రప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదివారం ధర్మవరం పట్టణంలో ఎస్బీఐ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పరిశుభ్రత నుంచి ఆరోగ్యం వైపు ఎలా ఉండాలి. అన్న అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శశిధర్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పరిశుభ్రతపట్ల ప్రజలకు చక్కటి అవగాహన కల్పించినప్పుడే ఆరోగ్యం వైపు అందరు వెళ్తారన్నారు. ఈ నెల 2వ తేదీన గాంధీజయంతిని పురస్కరించుకుని ఈనెల 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ ర్యాలీలో చీఫ్ మేనేజర్లు వైవినాయుడు, రాంప్రసాద్, హెచ్ఆర్ మేనేజర్ దసగిరితోపాటు ఎస్బీఐ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మృత్యువులోనూ వీడని స్నేహం

- రోడ్డు ప్రమాదంలో తనూజ్ మృతి చెందిన కొన్ని గంటల్లోనే మృతి

అగళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆర్‌జి హల్లి గ్రామానికి చెందిన అక్షి(18) నిన్న (శనివారం) జరిగిన ప్రమాదంలో అతని పరిస్థితి విషమంగా ఉన్న విషయం విధితమే. చావు బతుకుల మధ్య కొట్టాడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సంబంధికులు తె లిపారు. బొమ్మానసపల్లికి చెందిన తనూష్ నిన్ననే ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. పెళ్లి పత్రికలతోపాటు మారి కనిమే డ్యాం చూడటానికి వెళ్తూ ద్విచక్ర వాహనం–లారీ ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో తనూజ్ అక్కడికక్కడే మృతి చెందగా అక్షి పరిస్థితి విషమంగా ఉండగా కర్ణాటక రాష్ట్రం దవనగెర ఆసుపత్రికి తరలించారు. అక్షి కూడా మృత్యుఒడిలోకి జారుగుకున్నారు. బొమ్మానసపల్లి, ఆర్‌జి పల్లికి చెందిన స్నేహితులు మృతిలోనూ స్నేహం కొనసాగించారు. ప్రమాదం జరిగి కొన్ని గంటల వ్యవధిలోనే ఇద్దరూ మృతి చెందారు. ఇద్దరు యువకులు కర్ణాటక రాష్ట్రం హిరియూరు వద్ద లారీ–ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో మృతి చెందడంతో రెండు గ్రామాల్లోనూ విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న స్నేహితులు రాత్రికి రాత్రే వారిని కడసారి చూడటానికి తరలి వచ్చారు.

## అనారోగ్యంతో గోనుగుంట్ల సూరి అభిమాని రవిచంద్రారెడ్డి మృతి

తాడిమర్రి అక్టోబర్ 26 ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన రవి చంద్రా రెడ్డి (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన పోడమల రవి చంద్రారెడ్డి (53) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు వీరాభిమానిగా గుర్తింపు పొందిన రవిచంద్రారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండే వారు. ఆదివారం ఆరోగ్యం క్షీణించడంతో బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస వదిలారు. రవిచంద్ర రెడ్డి మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు పి.ఎ భాష, గంటాపురం ఈశ్వరయ్య, నీరుగంటి వెంకటేష్, తదితరులు రవిచంద్రారెడ్డికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడు రవి చంద్రారెడ్డి కి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు...రవి చంద్రారెడ్డి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది, టిడిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసులు. పోడమల రవి చంద్రారెడ్డి మృతి తమను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రవిచంద్ర రెడ్డి మరణ వార్త తెలుసుకున్న వెంటనే స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్లమర్రి నారాయణస్వామి, కత్తే దామోదర్ తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి



వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగింపు చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలం పరిధిలోని కన్నెపల్లి గ్రామంలో రామాయణ రచయిత వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామ పెద్దల సమక్షంలో వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వాల్మీకి మహర్షిని ప్రజలు దర్శించుకున్నారు అనంతరం అన్నప్రసాదాలు ప్రజల స్వీకరించారు వాల్మీకి చిత్రపటాన్ని జ్యోతులతో ఊరేగింపు నిర్వహించి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.

## అభివృద్ధిపనులపై అధికారులతో మంత్రి సమీక్ష



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి

ధర్మవరంటౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త

ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనులపై రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ శనివారం రాత్రి రెవిన్యూశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి పట్ల మన బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. ప్రతివార్డు, గ్రామ ప్రజలకు అభివృద్ధి ఫలాలు చేరేలా అధికారులు ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీలో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీలు, నీటి సరఫరా హౌసింగ్, విద్యాసంబంధిత పనులపై తక్షణ రిపోర్టులు సమర్పించాలన్నారు. ఆలస్యం చేయవద్దన్నారు. ధర్మవరం అభివృద్ధి క్రమంలో ప్రభుత్వం కేటాయించిన నిధులను పారదర్శకంగా వినియోగించాలన్నారు. ప్రతి పనికి నాణ్యత ప్రధాన ప్రమాణంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మహేశ్, తహసీల్దార్లు సురేశ్, నారాయణస్వామి, స్వర్ణలత, బాస్కర్రెడ్డి, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన సదస్సు



విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

బుక్కపట్నం అక్టోబర్ 26 ప్రభాతవార్త

బుక్కపట్నం శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెందిన ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ఆదివారం ఐదవరోజు కర్ణాటక నాగిపల్లి నందు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిహెచ్ఓ వన్నప్ప హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అంటుకునే జబ్బు కాదు అంటించుకునే జబ్బు అన్నారు, హెచ్ ఐ వి ఎయిడ్స్ వచ్చే మార్గాల గురించి విద్యార్థులకు కూలంకుశంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. శివకుమార్ సి హెచ్ ఓ, పుట్టపర్తి వైద్య సిబ్బంది జ్యోతి, అంజులా దేవి అమృత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. ఓబులేష్, గంగరాజు హెచ్ఎం వెంకటరమణ, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్యస్పందన



వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్నవైద్యులు

ధర్మవరంటౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. స్థానిక కొత్తపేట శ్రీఉషోదయ ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఆదివారం శింగనమల నాగమణి జ్ఞాపకార్థం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోషియేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్యస్పందన లబించింది. ఈ వైద్యశిబిరంలో 300 మంది రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా పంపిణీచేశారు. ఈ వైద్యశిబిరంలో ఎముకలు, కంటి, దంత తదితర జబ్బులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. యువర్స్ పౌండేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలానాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాదికారి వంకదారి మోహన్, క్యాంప్ చైర్మన్లు పోలాప్రభాకర్, చాంద్ బాషా, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, వైకేశ్రీనివాసులు, రాధాక్రిష్ణ, రామచంద్రగుప్తా. రామాంజనేయులు, మల్లికార్జున, నాగార్జున పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఇనుప స్తంబాలు

నూతన స్తంబాలను ఏర్పాటుచేసిన విద్యుత్ సిబ్బంది

ధర్మవరంటౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త



ఇనుప స్తంబాల స్థానంలో సిమెంట్ స్తంబాలను ఏర్పాటుచేస్తున్న దృశ్యం

పట్టణంలోని 23వ వార్డులోని యాదవ వీధిలో ఇనుప విద్యుత్ స్తంబాలు ప్రమాదకరంగా ఉన్నాయి. మొత్తం 5 ఇనుప విద్యుత్ స్తంబాల వల్ల వర్షాకాలంలో స్తంబాలకు విద్యుత్ సరఫరా అవుతుండటంతో ప్రజలు తరచూ ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఈ విషయాన్ని నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ దృష్టికి వార్డు టీడీపీ ఇన్చార్జ్ అద్రమహేశ్ తీసుకెళ్లారు. దీంతో తక్షణమే పరిటాలశ్రీరామ్ విద్యుత్ శాఖ ఏఈకి ఇనుప స్తంబాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. వెంటనే ఏఈ ఆదివారం సిబ్బందిని పంపి ప్రమాదకరంగా ఉన్న 5 ఇనుప స్తంబాల స్థానంలో 5 సిమెంట్ విద్యుత్ స్తంబాలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విశ్రాంత జైలర్ వెంకటేశులు పాలొన్నారు.

## త్రిలోక్‌నాథ్‌రెడ్డిని సన్మానించిన బెలుగుప్ప తాండా గ్రామ ప్రజలు



సన్మానిస్తున్న తాండా గ్రామ ప్రజలు

బెలుగుప్ప, అక్టోబర్ 26 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో కె.త్రిలోక్‌నాథ్‌రెడ్డిని బెలుగుప్ప తాండ గ్రామ ప్రజలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెలుగుప్ప తాండాలో వెలిసిన బళ్లారి దుర్గమ్మకు రూ.లక్ష విరాళంగా అందించారన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయానికి సంబంధించిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దుర్గమ్మ పూజలు చేయాలని ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, తాండా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జరిగే నేరాలపై ప్రజలు అవగాహనతో ఉండాలి

- ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించిన డి.ఎస్.పి హేమంత్ కుమార్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డి.ఎస్.పి హేమంత్ కుమార్

బత్తలపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త

ప్రజలు సమాజంలో జరిగే వివిధ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఆదివారం మండలంలోని రామాపురం గ్రామంలో ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ లతో కలసి వారధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ పైన అవగాహన కల్పించారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు సమాజంలో జరిగే వివిధ అంశాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. వారధి ప్రజా భద్రతే పోలీసు బాధ్యత అని, మహిళలు,ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యత గా బావించి గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన చేపట్టామన్నారు మహిళ భద్రత,మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావలు. సైబర్ సేఫ్టీ. రోడ్డు సేఫ్టీ. శక్తీ యాప్, డిజిటల్ మోసాలు మహిళలు, బాలికలపై జరిగే నేరాలు , డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు ,ఫోక్సో కేసుల , గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై ప్రజలకు వివరించారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లకూడదని తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత విద్యావంతులు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100,112 కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో, సిఐ ప్రభాకర్ ఎస్ఐ సోమశేఖర్ గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డివారి నాగరాజు నివాసానికి విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



మంత్రి సత్య కుమార్ యాదవ్ కు పుష్పగుచ్ఛమంద చేసి స్వాగతం పలుకుతున్న రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.

అనంతపురం రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఈనెల 22న నూతన గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించగా ఆదివారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని జరిగిన ఒక కార్యక్రమానికి మంత్రి విచ్చేశారు. అందులో భాగంగా నే రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఇటీవల నూతన గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించిన విషయం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ అయన నివాసానికి విచ్చేయడంతో ఆయనకు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మంత్రి వెంట ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయ ణయాదవ్, అజెష్ యాదవ్, గాండ్ల సంఘం నాయకురాలు లలితమ్మ తదితరులు విచ్చేశారు.

## జిల్లాకు 475 మెట్రిక్ టన్నుల యూరియా రాక

ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్.

అనంతపురం రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



యూరియా స్టాక్ రిజిస్టర్ను పరిశీలిస్తున్న ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్

జిల్లాకు మద్రాసు ఫెర్టిలైసర్సు వారి యూరియా 475 మెట్రిక్ టన్నులు వచ్చింది అందులో మార్క్ ఫెడ్ కు 325మెట్రిక్ టన్నులు ప్రైవేటు డీలర్లకు 150 మెట్రిక్ టన్నులు గౌరవ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ చేస్తామని ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు.

## టీడీపీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడిని మంత్రి సత్యకుమార్ పరామర్శ



కేశగాళ్ల శ్రీనివాసులను పరామర్శిస్తున్న మంత్రిసత్యకుమార్యాదవ్

ధర్మవరంటౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త

టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశగాళ్ల శ్రీనివాసులు నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ఆదివారం కేశగాళ్ల శ్రీనివాసులు ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలు పాటించాలని, ఏదైనా అవసరముంటే అందుబాటులో ఉంటానని మంత్రి సూచించారు.

## ధర్మవరం కవికి లేపాక్షి పౌండేషన్ అవార్డు

ధర్మవరంటౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణానికి చెందిన యువకవి గురు కాశీవిశ్వనాథకు లేపాక్షి పౌండేషన్ అవార్డు దక్కింది. నెల్లూరులో కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ యువకవి వడ్డి సుదాకర్ అధ్యక్షతన తెలుగు సాహిత్యకళా ఉత్స వాలు శనివారం ఘనంగా జరిగాయి. మ ఖ్యఅతిధిగా కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గంగిశెట్టి శివకుమార్ విచ్చేశారు. ఉత్స వాలలో దోరణాల గురు కాశీవిశ్వనాథ్కవిత చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కేంద్రబాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత గండిశెట్టి శివ కుమార్ యువకవికి లేపాక్షి పౌండేషన్ అవార్డు అందజేసి శాలువాతో సత్కరించారు.

అవార్డు అందుకుంటున్న గురుకాశీ విశ్వనాథ్ →



04ATP26_04ATP26.qxd 26-10-2025 PM 11:04 Page 1



# సర్ధార్ 150 ఐక్యత మార్చ్ ను విజయవంతం చేయండి
## మంత్రి వై.సత్యకుమార్ యాదవ్

అనంతపురం సిటీ, అక్టోబర్ 26 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన నిర్వహించబోయే సర్ధార్ 150 ఐక్యత మార్చ్‌ను విజయవంతం చేయాలని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 31వ తేదీన ఉదయం 8 గంటలకు న్యాయ కోవిధుడు, రాజ నీతిజ్ఞుడు, ఉక్కు మనిషి సర్ధార్ వల్ల బాయ్ పటేల్ 150 వ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకుని సర్ధార్ 150 ఐక్యత మార్చ్ ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్దార్ పటేల్ మొదటి హోమ్ మంత్రిగా పని చేసి ఆయన సారథ్యంలో భారత దేశం విభజన కాకుండా 565 సంస్థనాలను ఉక్కు సంకల్పంతో ఏకం చేసి భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలలో దేశ భక్తి, ఐక్యత, మన జాతీయ గర్వం అనే నినాదంతో, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సర్ధార్ 150 ఎకతా పాదయాత్రలు నిర్వహించడం, ప్రజలలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ పట్ల వారు ఈ దేశానికి చేసిన సేవల పట్ల ప్రజలలో అవగాహన కల్పించే దిశగా అనంతపురంలో ఆర్ట్స్ కళాశాల నుంచి పాదయాత్ర ప్రారంభం అయ్యి టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, జిల్లా పరిషత్ ఆఫీస్ మీదుగా కోర్టు రోడ్డు నుంచి తిరిగి ఆర్ట్స్ కాలేజ్ వరకు దాదాపు 5 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో అధికారికంగా జిల్లా కలెక్టర్, ప్రజా పతినిధులు, అధికారులు పాల్గొంటున్నారు అని, ఈ కార్యక్రమంలో యువత, ప్రజలు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. అలాగే ముఖ్యంగా యువత మై భారత్ పోర్టల్‌ను ఉపయోగించుకొని భారత ప్రభుత్వం, ద్వారా ఉన్న అవకాశాలను యువత సద్వినియోగం చేసు కొని, ప్రజలకు వాటిపై అవగాహన కల్పించి ఆత్మనిర్భర్ భారత్ వైపు పయనించేలా కృషి చేసిన ప్రధాన మంత్రి కలలు కన్నా 2047 నాటికి వికసిత భారతదేశం కోసం కృషి చేయాలనీ పేర్కొన్నారు. అలాగే మన ప్రధానమంత్రి మన దేశ పౌరులకు అందించినటువంటి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ప్రతి ఒక్కరు వికసిత భారత దేశం కృషి చేయాలనీ అలాగే స్వచ్ఛ ఆంధ్ర 2047 ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ గా మార్చాడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యమంలో పాల్గొన్న మంత్రి చేతుల మీదుగా సర్ధార్ 150 ఎకతా మార్చ్ పోస్టర్లను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజేష్, మై భారత్ సెలక్షన్ కమిటీ జిల్లా సభ్యులు అశోక్‌రెడ్డి, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, మైనార్టీ నేత మహ్మద్ రఫీ, మై భారత్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

# పోలీసుశాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది - భరోసాతో ఉండండి

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 26 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించిన తాడిపత్రి ఏఎస్పీ, ఇతర అధికారులు బలిదానం చేసిన సిబ్బంది త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులు అర్పించిన తాడిపత్రి ఏఎస్పీ. జిల్లాలోని ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఎం.హనుమంతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర గ్రేహౌండ్స్ విభాగంలో జూనియర్ కమాండగా పని చేసే వారు. 2008 జూన్ 29 వ తేదీన ఆంధ్ర ఒరిస్సా బార్డర్ లో జరిగిన మావోయిస్టు ఘాతుకంలో బలిమెల ఘటన ఇతను అసువులు బాసాడు. ఈయన భార్య స్రవంతి జిల్లా పోలీసుశాఖలో పని చేస్తోంది. స్థానిక ఆదిమూర్తినగర్ లో నివాసం ఉంటోంది. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ మరియు పలువురు అధికా రులు ఆదివారం స్రవంతి ఇంటికెళ్లి ఫ్లవర్ బొకే అందజేసి క్షేమసమాచారాలు అడిగి తెలుసుకున్నారు. హనుమంతు చేసిన ప్రాణ త్యాగం అజరామం అని గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు. పోలీసు శాఖ ఎప్పుడు ఆయన ప్రాణ త్యాగాన్ని మరువదని యావత్తు పోలీసుశాఖ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలని కోరారు. అనంతరం ఫ్రూట్ బొకే, మెమొంటో అందజేశారు. అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న నారాయణనాయక్ ఈఏడాది జనవరి 17 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈయన భార్య శాంతిబాయి మరియు కుటుంబ సభ్యులు అనంతపురం మండలం ఆకుతోటపల్లి గ్రామంలో నివసిస్తున్నారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి నారాయణ నాయక్ ఇంటికి వెళ్లారు. ఆయన భార్య, కుటుంబ సభ్యులను ఫ్లవర్ బొకే ఇచ్చి పలకరించారు. ఆ కుటుం బం ఎలా ఉంటుంది క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రయోజనాలు ఇంకా ఏవైనా రావాల్సి ఉందా అని అడిగిన ఏఎస్పీ ఎలాంటి పెండింగులు లేకుండా సకాలంలో అందేలా జిల్లా ఎస్పీ పి.జగదీష్ చర్యలు తీసుకు న్నారని తెలియజేశారు. నారాయణ నాయక్ సేవలు గుర్తు చేసుకుని ఆయనకు నివాళులు అర్పించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా పోలీసుశాఖ దృష్టికి తీసుకు రావాలని పోలీసుశాఖ ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుందని ధీమా కల్పించారు. ఫ్రూట్ బొకే, మెమొంటో అందజేశారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తో పాటు ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు శ్రీకాంత్ , ఆర్ ఐ పవన్ కుమార్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, తదితరులు వెళ్లారు



మృత్యుడు నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఏపి రోహిత్ కుమార్ చౌదరి



మృతుని భార్యకు పూల బొకే ఇచ్చి సమాచారాలు తెలుసుకున్న ఏ.ఎస్.పి

# మహర్షి స్ఫూర్తితో వాల్మీకులు విద్యావంతులుగా ఎదగాలి
## పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు భరోసా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహాకవి మహర్షి వాల్మీకిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని, సమాజం కోసం పాటు పడాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం మండల పరిధిలోని తూర్పు కోడిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేసి, వాల్మీకుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి వేడుకలను అధికారిక ంగా ప్రకటించి వాల్మీకులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని అన్నారు. వాల్మీకి సామాజిక వర్గం ప్రతినిధులతో కలిసి వాల్మీకి జయంతి వేడుకలలో పాల్గొన డం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరూ కలసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, గ్రామాల్లో ఎక్కడా కూడా విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూసుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని అన్నారు. కళ్యాణ దుర్గం మేజర్ పంచాయతి స్థాయి నుండి మునిసిపాలిటీగా మారిందని, తొలి పాలకవర్గం ఆధ్వర్యంలో కొంతమే ర రహదారుల విస్తరణ కార్యక్రమం సాగిందని ఇంకా ఆక్రమణలు తొలగించాల్సి న అవసరం ఉందని అన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీని అభివృద్ధి చేయడంతో పాటు పట్టణం సుందరంగా తీర్చిదిద్దడానికి వాల్మీకి సర్కిల్, కనకదాస సర్కిల్, మహాత్మ గాంధీ సర్కిల్ లను ఆధునీకరించి అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన చోట రహదారులను కూడా విస్తరిస్తున్నట్లు తెలిపారు. టీ సర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగిం చుకుని అభివృద్ధికి సహకరించిన ప్రజల త్యాగం ప్రశంసనీయ మన్నారు. ఇప్పటికే కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాల్మీకి సోదరులను అందరిని కలిపి విగ్రహావిష్కరణ ఎప్పుడు అనేది నిర్ణయిస్తామన్నారు.. జిల్లాలో ఎక్కడా ఎప్పుడు జరగని విధంగా భారీ స్థాయిలో వాల్మీకి విగ్రహావిష్కరణ చేస్తామని హర్షధ్వనాల మధ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తలారి వనజ బీటెక్, తలారి హర్షా నర్సింగ్ విద్యార్థులు తండ్రి చనిపోవడంతో తమ చదువులు ఆపేశారని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో విన్నవించగా ఆరోజే ఇద్దరి చదువుకు కాలేజ్‌లకు పీజులు కట్టి ఎమ్మెల్యే చదివిస్తున్నారు. చిన్నమ్మాయికి కూడా ఫీజు కోసం 15 వేల రూ పాయలు అందజేసిన నేపథ్యంలో విద్యార్థులు ఎమ్మెల్యే సురేంద్రబాబు నును సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మరో విద్యార్థిని ప్రత్యూషకు తల్లి లేకపోవడంతో చదువు కోవడం కోసం జ్ఞానభారతి స్కూల్ నందు సీటుతో పాటు హాస్టల్ వసతి కూడా ఉచితంగా కల్పించి అండగా నిలిచారు. ఎమ్మెల్యే పేద విద్యార్థుల చదువులకు అండగా నిలవడం అభినందనీయమని గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు వాల్మీకి సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి రమేష్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లీపల్లి నారాయణ, ఒంటిమిద్ధి సత్తి, స్థానిక వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.



నూతన వాల్మీకి విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే



వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రజా హితమే వైసిపి అభిమతం
## - పిపిపి విధానంపై ఉద్యమిద్దాం - కష్టపడే వారికి కమిటీలలో ప్రాధాన్యత కల్పించండి
## - వైపిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 26 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా హితమే అభిమతంగా పని చేస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం, అనంతపురం రూరల్, రాజీవ్‌కాలనీ, రుద్రం పేట పంచాయితీల పరిధిలోని పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆదివారం తన కార్యాలయంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి ఐదేళ్ల పాలనలో ప్రజల ముంగిటకే పరిపాలనను అందించామన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్న సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పార్లమెంట్‌కు ఒక మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారన్నారు. అయితే ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలనున పిపిపి విధానంలో ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పిపిపి విధానంపై ఉద్యమంలా కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వం మెడలు వంచి పిపిపి విధానాన్ని రద్దు చేయించే వరకు పోరాడు దామని పిలుపునిచ్చారు. అదే విధంగా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రసాయి నుంచి బలోపేతం చేసే దిశగా గ్రామ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. బేదా భిప్రాయాలను పక్కన పెట్టి పార్టీలో కష్ట పడ్డ వారికే కమిటీలో ప్రాధాన్యత కల్పిం చాలని ఇందులో నేతల జోక్యం ఉండదన్నారు. గ్రామ స్థాయిలోనే నేతలంతా కూర్చుని కష్ట పడే వారికి కమిటీలలో ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని, ప్రభుత్వ వైఫల్యాలపై గట్టిగా పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

# అర్హతలను మరచి వైద్యం చేయకండి..!

యాడికి(తాడిపత్రి), అక్టోబరు 26, ప్రభాతవార్త ః

అర్హతలను మరచి వైద్యమందించి రోగులను ఇబ్బందులకు గురిచేయవద్దని ఆర్ఎంపీ వైద్యులకు రాయలచెరువు పీహెచ్‌సీ వైద్యాధికారి దేవరాజన్ హెచ్చరించారు. ఇటీవల రాయలచెరువులోని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేని వైద్యమందించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు పత్రికల్లో కథనాలు, ప్రజల నుంచి విమర్శలు వస్తున్నందున వైద్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఎంబీబీఎస్‌లు మినహా ఏ ఒక్క ఆర్ఎంపీ గాని, పీఎంపీ గాని బోర్డులపై తమ పేర్ల ముంగిట డాక్టర్ అని రాసుకోవడం గాని, ప్రిస్క్రిప్షన్‌లో ప్రచురించడం గాని చేస్తే తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని ఆయన ఆర్ఎంపీలకు సూచించారు. ప్రతి ఆర్ఎంపీ, పీఎంపీల వద్ద ప్రథమ చికిత్స చేయడానికి అర్హతున్నట్లు ధృవీకరణ పత్రం ఉండాలని, దానికి సంబంధించిన నకలును రాయలచెరువు పీహెచ్‌సీలో సమర్పించాలని ఆయన తెలిపారు. రోగులకు సూది మందులు, ఐవీ ఫ్లూయిడ్స్(సెలైన్), స్టెరాయిడ్‌లు వాడరాదని, చిన్నారులకు, గర్భిణులకు వైద్యం చేయకూడదని ఆర్ఎంపీలకు సూచించారు. అత్యవసర కేసులను, క్రిమి సంహారక మందులు తాగిన కేసులను, అగ్నిప్రమాద కేసులను, రోడ్డు ప్రమాద కేసులను ప్రభుత్వ ఆసుపత్రికి సిఫా ర్సు చేయాలని ఆయన వారికి తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష లు చేయడం గాని, చెప్పడం గాని చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపం మైన చర్యలు తీసుకుంటామని ఆయన వారిని హెచ్చరించారు. ఈ కార్యక్ర మానికి ఎంపీహెచ్ఎస్ షబ్బీర్‌బా షా, ఆర్ఎంపీలు నారాయణరెడ్డి, రాజేశ్వరి, రామ కృష్ణ, ప్రశాంత్, శివయ్య, బాబు(జాఫర్‌వలి), భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.



ఆర్ఎంపీ వైద్యులను హెచ్చరిస్తున్న వైద్యాధికారి దేవరాజన్

# నేరస్తులు, రౌడీ షీటర్ల పై ఉక్కు పాదం : కార్డెన్ అండ్ సెర్చ్ లో ఎస్పీ సతీష్

హిందూపురం అక్టోబర్ 26 ప్రభాతవార్త

ప్రజల శాంతియుత జీవనానికి విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీషీటర్లు, పాత నేరస్తుల ఇండ్ల వద్దకు స్వయంగా వెళ్లి ఎస్పీ సతీష్ కుమార్ వార్నింగ్ ఇచ్చారు. పట్టణంలోని గుడ్డం, త్యాగరాజు నగర్ ప్రాంతాల్లో ప్రతి ఇంటిలో ఆదివారం తెల్లవారు జామున పోలీసులు ఆకస్మికంగా సోదాలు చేశారు. 120 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. హిందూపురం డిఎస్పి మహేష్ పెనుకొండ డిఎస్పి నర్సింగప్ప పాల్గొన్నారు. ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, ముఖ్యంగా రౌడీ షీటర్లు, శాంతిభద్రతలకు విఘా తం కలిగించే వ్యక్తుల ఇళ్లను ఎస్.పి. పరిశీలించారు. 77 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలను నెం బర్ ప్లేట్లు, రికార్డులు లేని కారణంగా స్వాధీనం చేసుకున్న స్టేషన్ కు తరలిం చారు. అనంతరం వార్డు సభ నిర్వహించి ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రత లను కాపాడేం దుకు పకడ్బందీ సోదాలు కొనసాగుతాయి, ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. 2 డ్రోన్ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలు, మొబైల్ స్కానింగ్ డివైసెస్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు టెక్నాలజీ పరంగా అన్ని ఉపయోగించడం జరిగిందన్నారు. పాత నేరస్తుల వివరాలను సేకరించి రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ముఖ్యంగా చిలమత్తూరు, టేకులోడు లో అత్తా, కోడలు పై గ్యాంగ్ రేప్ కేసులో నేరస్తులైన ఎరికల కావడి నాగేంద్ర, సాకే ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ ఇండ్లతోపాటు మోడల్ కాలనీలో ఉంటున్న నలుగురు యువకులు దాసరి అరుణ్, ఇస్మాయిల్, వసీం ఇండ్లను కూడా తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేశారు. వీరితోపాటు రౌడీ షీటర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ..నేరాలకు ఎందుకు పాల్పడు తున్నారు ? వీటికి గల కారణాలేమి ? ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా సహకరిస్తున్నాయి ? వివరాలు అడిగారు. ఇక్కడ వరుసగా నేరాలకు పాల్పడుతున్న వారిలో దుర్గాప్రసాద్ ముఖ్య నిందితుడిగా ఉన్నా దని, వారి ఇంటి నుంచే మరో ఇద్దరూ నుంచి ముగ్గురు వరకు నేరస్తులు తయారవడం జరిగిందని తెలిపారు. ఒక గ్యాంగ్ గా ఏర్పడిన వీళ్ళ ఇళ్లను కూడా తనిఖీలు చేయడం జరిగిందని, వారి మానసిక స్థితులు ఎలా ఉన్నాయని తెలుసుకోవడం జరిగిందన్నారు. మరొక్కసారి నేరానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేసామన్నారు. మునుముందు మరిన్ని సోదాలు చేపట్టి నేరాలు అరికట్టే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మరోవైపు రాత్రి సమయాల్లో తాగి గొడవలు, అల్లర్లు చేసే వారిపై కొత్త రౌడీ షీట్లు తెరవబడతాయని హెచ్చరించారు. అంతేకాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సీఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్, రాజ్ కుమార్, 8 మంది ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



పాత నేరస్తులకు వార్నింగ్ ఇస్తున్న ఎస్పి



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్

# యాభై ఏళ్ల జ్ఞాపకం..మధురాతి మధురం
## :50 ఏళ్ల తర్వాత నయనానందకరంగా స్వర్ణోత్సవ వేడుకలు
## : యాడికి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

యాడికి(తాడిపత్రి), అక్టోబరు 26, ప్రభాతవార్తః

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా యాభై ఏళ్ల పాటు తమలో తాము నెమరు వేసుకుంటున్న జ్ఞాపకాలను ఒకరితో మరొకరు ప్రత్యక్షంగా పంచుకునే సందర్భం రావడం నిజంగా స్వర్ణోత్సవమే. ఈ నయనానందకర దృశ్యానికి ఆదివారం యాడికి ఉన్నత పాఠశాల వేదికైంది. 1975వ సంవత్సరంలో యాడికి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్న ఆత్మీయ సమ్మేళనం 50 ఏళ్లుగా చెక్కుచెదరని ఆత్మీయతకు, స్నేహభావానికి ప్రతీకగా నిలిచింది. శాస్త్రవేత్తలుగా, అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా, సబ్ ఇన్‌స్పెక్టర్లుగా, రైల్వే, ఆర్‌అండ్‌బీ, గనుల శాఖల్లో అధికారులుగా, బ్యాంకు అధికారులు గా, ఆర్టీసీ కండక్టర్లుగా ఇలా వివిధ ప్రభుత్వ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నప్పుడు కూడా మరవ లేని స్నేహాన్ని కొనసాగిస్తూ వచ్చామని, ప్రస్తుతం విశ్రాంత జీవితం గడుపు తున్న సందర్భంలో కూడా మరోసారి ప్రత్యక్షంగా అందరం కలసి స్నేహ మాధుర్యాన్ని రుచి చూడాలని తాము విద్యాబుద్ధులు నేర్చిన పాఠశాలలో ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పా టు చేసుకున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయులు మహబూబ్ బాషా తెలిపారు. తమకు మార్గదర్శనం చేసిన అప్పటి తమ గురువులు విజయ భాస్కరరెడ్డి, సుబ్బారెడ్డి, శేషారెడ్డిలను ఘనంగా సత్కరించుకొనే అవకాశం ఇన్నేళ్ల తర్వా త దక్కడం పట్ల అనిర్వచనీయమైన అనుభూతికి గురైన ట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ప్రత్యేక ఏకరూప దుస్తుల్లో విచ్చేసిన ఏడుగురు పూర్వ విద్యార్థినులతో పాటు 22 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరవడం విశేషం.



స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# ఈనెల 28వ తేదీన షెడ్యూల్డ్ కులముల సంక్షేమానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అనంతపురం జిల్లాలో పర్యటన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 26 ప్రభాతవార్త

షెడ్యూల్డ్ కులముల సంక్షేమము కొరకు ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ ఈనెల 28వ తేదీన అనంతపురం జిల్లాలో పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈనెల 28న ఉదయం 9.30 నుండి 11.00 గంటలకు అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు మరియు షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఇచ్చే వినతి పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. తదనంతరం జిల్లా కలెక్టరేట్ లో రెవిన్యూ భవన్ లో 11.00 గంటల తర్వాత జిల్లా అధికారులతో సమావేశం అవుతారని, సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, పెండింగ్లో ఉన్న అట్రాసిటీ కేసులు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ సేవలలో రిజర్వేషన్ల అమలు మరియు షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ఇతర అంశాలను సమీక్ష నిర్వహిస్తారన్నారు. శాసనసభ కమిటీ అధ్యక్షులు కుమార్ రాజా వర్ల, శాసనసభ సభ్యులు కొండ్రు మురళీమోహన్, కొలికపూడి శ్రీనివాస రావు, తాటిపర్తి చంద్రశేఖర్, దేవి వరప్రసాద్, బోనెల విజయచంద్ర, ఎమ్మెస్ రాజు, రోషన్ కుమార్ సొంగ, విజయ్ కుమార్ బి.ఎన్, శాసనమండలి సభ్యులు కావలి గ్రీష్మ ప్రసాద్, బొమ్మి ఇస్రాయెల్, మురళీధర్ మెరిగ లు ఉన్నారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు మరియు షెడ్యూల్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ సభ్యులకు ఫిర్యాదులు, వినతి పత్రాలు సమర్పించు సదావకాశమును సద్వినియోగము చేసుకోవాలని కోరారు. ఆయా ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని, సమిష్టి కృషితో పరస్పర సమన్వయముతో శాసనసభ కమిటీ పర్యటనను జయప్రదం చేయాలని సూచించారు.

# ఉచిత బస్సు ప్రయాణం ప్రజలకు సౌకర్యమా? ప్రమాదమా ?

ముదిగుబ్బ అక్టోబర్ 26. ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒక వైపు స్త్రీలకు పెద్ద ఊరటగా మారినప్పటికీ, మరోవైపు సాధారణ ప్రయాణికులకూ, ఆర్టీసీ సిబ్బందికీ కొత్త సమస్యగా మారుతోంది. నగరంలోని ప్రతి బస్సు గరిష్టంగా 60 సీట్ల సామర్థం కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం 80 నుంచి 90 మంది వరకు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.రోజూ ఉదయం, సాయంత్రం పీక్స్ అవర్స్‌లో బస్సుల్లో అడుగుపెట్టడం కష్టమైపోతోంది. చాలాచోట్ల ప్రయాణికులు బస్సు తలుపుల దగ్గర వేలాడుతూ ప్రయాణించడమే కాకుండా, డ్రైవర్లు ఎర్ర సిగ్నల్ వద్ద బ్రేకులు వేయడం కూడా ప్రమాద కరంగా మారుతోంది. "ఒక్కసారిగా చెడన్ బ్రేక్ వేయాల్సి వస్తే పరిస్థితి ఏంటి?" అని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆర్టీసీ వర్గాలు చెబుతున్నట్లుగా, ఉచిత బస్సు సేవల కారణంగా సంస్థకు డీజిల్ ఖర్చులు కూడా తిరిగి రాకపోవడం వల్ల, డిపోలు బస్సులను తగ్గించడం సాధ్యంకాక, ఎక్కువ లోడుతోనే నడపాల్సి వస్తోందని చెబుతున్నారు. ఫలితంగా ఇంజి న్లకు, బ్రేక్ సిస్టమ్‌కి అదనపు ఒత్తిడి పడుతోంది. నగర వీధుల్లో ప్రతీ రోజు ఎర్ర బస్సులు "డేంజర్ బెల్" మోగిస్తున్నట్లుగా పరుగులు పెడుతుండగా, ప్ర యాణికుల భద్రతపై ప్రశ్నలు తలెత్తు తున్నాయి. ఉచిత సేవను కొనసాగిం చాలంటే భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయడం, బస్సుల సంఖ్యను పెంచ డం, డ్రైవర్లకు తగిన శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆర్టీసీ బస్సు ( ఫైల్ ఫోటో )

# కూటమి పార్టీ నాయకుడి ఎక్స్ సర్వీస్‌మెన్ ఎత్తులు
## - సాగుభూమి కోసం నకిలీ పత్రాలతో దరఖాస్తు - రెవెన్యూ అధికారులపై వేదింపులు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :

దేశ రక్షణకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబాన్ని వదలి దేశ సరిహద్దు వద్ద రాత్రనక పగలనక శత్రు సైనికులతో పోరాటం చేసిన సైనికులకు పదవీవిరమణ అనంతరం వారిసేవల పట్ల గౌరవంతో పలు ప్రభుత్వ పథకాల్లో ఎక్స్‌సర్వీస్‌మెన్ అదనపు అర్హతతో వెసలుబాటు కల్పిస్తూ వారిని గౌరవిస్తున్న సంగతి అందరికి తెలిసిందే. అయితే ఓడిసి పంచాయితీకి చెందిన ఒ కూటమి పార్టీ నాయకుడు సాగుభూమి కోసం కొత్త ఎత్తులు ఎత్తి నకిలీ ఎక్స్ సర్వీస్‌మెన్ అంటూ తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి దరఖాస్తుచేసుకున్నట్లు తెలిసింది. జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్‌లో ఎకంగా కలెక్టర్‌కే నకిలీ ధృవ పత్రాలు అందించి నక్కవినయం పాటించి సార్ నేను ఎక్స్ సర్వీస్‌మెన్ నాకు భూమి కేటాయించండి, నేను పేదవాడిని, నాకు ఆరోగ్యం సరిగాలేదు అంటూ విన్నవించినట్లు తెలిసింది. కలెక్టర్ కారా ్యలయ వర్గాలు సదరు పిజిఆర్ఎస్‌లో చేసుకున్న దరఖాస్తును పరిశీలించి త్వరితగతిన భూమిని కేటాయించాలని తహశీల్దార్ కార్యాలయానికి ఆదేశాలు జారీచేశారు. దీంతో రెవెన్యూ అధికారులు దరఖాస్తును పరిశీలించగా నకిలీపత్రాలుగా గుర్తించి దరఖాస్తును పక్కనపెట్టినట్లు తెలిసింది. అప్పటి నుండి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నాకు భూమి కేటాయించాలని అధికారులపై ప్రతి రోజూ బూతుపురాణం చదివేవాడని అధికారులు ఇతను వస్తున్నాడంటేనే ఎమి సమాధానం చెప్పాలో తెలియక తలలు పట్టుకునేవారని తెలిసింది. ఎక్స్ సర్వీస్‌మెన్ కోటా కింద తనకు సాగుభూమి కేటాయించాలని రెవెన్యూ అధికారులను వేదించేవాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మండల వ్యాప్తంగా తాను కష్టపడడం వల్లే 2024 శాసనసభ ఎన్నికల్లో మెజార్టీ వచ్చిందని నేనే పోలిగింగ్ భూతుల వద్ద పహారా కాచానని, ఓట్లు వేయించా అంటూ మండలంలో అధికారులందరూ తన మాట వినాల్సిందే అంటూ హుకం జారీ చేసినట్లు తెలిసింది. అయ్యా ఫేకు వీరుడా నీకు ప్రభుత్వ భూమి కేటాయించాలంటే అసైన్‌మెంట్ కమిటీ అమోదం అవసరమని ఇష్టానుసారంగా భూమిని కేటాయిస్తే తమ ఉద్యోగాలు ఊడతాయి స్వామి అంటూ రెవెన్యూ అధికారులు చెప్పిన మాటలు పెడచెవినపెట్టినట్లు తెలిసింది. ఈ వ్యవహారం అగ్రనాయకత్వానికి తెలిసినా ఇతని నోటిదురుసకు బయపడి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి ఫేక్ వీరులను ఆదిలోనే కట్టడి చేయకపోతో పార్టీకి మరింత నష్టం జరిగే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నారు.

# జగన్మోహన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో - ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త.

జగన్మోహన్ రెడ్డి బాలకృష్ణ పై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని నోటికి ఏది వస్తే అది కారుకూతలు కోయవద్దని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జగన్మోహన్ రెడ్డికి హెచ్చరించారు.నందమూరి నట సింహం, పద్మభూషణ్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పై ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం. ఎస్. రాజు తీవ్రంగా ఖండించారు. బాలకృష్ణను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణమే జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి బాలకృష్ణపై అవాకులు, చెవాకులు పేలితే అభి మానులెవ్వరూ సహించే పరిస్థితి ఉండదని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరి ంచారు. అనంతపురంలోని తన నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరు ల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ:వైఎస్ జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మద్యం సేవించి మాట్లాడారంటూ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం అన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలు కలిగిన వారిపై ఉద్దేశపూర్వకంగా బురద జల్లడం జగన్మోహన్‌రెడ్డికి, వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మంచితనానికి బాలకృష్ణ మారుపేరు అని, తన పని తాను చేసుకుపోయే మనస్తత్వం ఉన్న వారు బాలకృష్ణ అని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డిలా తండ్రి పదవిని, పార్టీని అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలు, దుర్మార్గలకు పాల్పడే మనస్తత్వం బాలకృష్ణకు లేవని వివరించారు. బాలకృష్ణ గురించి మాట్లాడేముందు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు.



మాట్లాడు తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్